విద్యుత్ అధికారులపై క్రమ శిక్షణా చర్యలు



సిటీబ్యూరో, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ): విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వినియోగదారుల నుంచి ఫిర్యాదులు, అవినీతికి పాల్పడటం, విధులకు గైర్హాజరు, పర్యవేక్షణ లోపం వంటి వివిధ కారణాలపై నలుగురు విద్యుత్ అధికారులపై దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేశారు. సైబర్ సిటీ సర్కిల్ పరిధిలోని ఇబ్రహీంబాగ్‌లో అసిస్టెంట్ డివిజన్ ఇంజినీర్ (ఆపరేషన్స్)గా పనిచేస్తున్న ఈ.అంబేద్కర్‌పై బదిలీ వేటు వేసి, కార్పొరేట్ ఆఫీస్‌కు అటాచ్ చేశారు. నార్సింగి సెక్షన్ ఆపరేషన్స్‌లో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న సందీప్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. అదేవిధంగా.. ఇబ్రహీంబాగ్ డివిజన్ ఆపరేషన్స్ విభాగంలో డీఈగా పనిచేస్తున్న శివశంకర్, అడిషనల్ అసిస్టెంట్ ఇంజినీర్ ఎ.జ్ఞానేశ్వర్ రావుకు చార్జిషీట్ జారీ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించడం, అవినీతికి పాల్పడటం వంటి కార్యకలాపాలకు పాల్పడుతూ.. వినియోగదారులను ఇబ్బంది పెడితే సహించేది లేదని సీఎండీ ముషారఫ్ ఫరూఖీ హెచ్చరించారు. ఒకే సర్కిల్ పరిధిలో ఒకేసారి నలుగురు ఉన్నత స్థాయి అధికారులపై సీఎండీ చర్యలు తీసుకోవడంతో విద్యుత్ శాఖలో ఈ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే సర్కిల్ ఎస్ఈ బదిలీలు పూర్తికాగా, మిగతా అధికారుల బదిలీలు జరగాల్సిన సమయంలో క్రమ శిక్షణా చర్యలు తీసుకోవడంపై అధికారుల్లో భయాందోళన మొదలైంది.



బడంగ్‌పేటలో నిబంధనలకు తిలోదకాలు

టెండర్ వేయకుండానే ముందస్తు పనులు

పనులు పూర్తయిన తర్వాతే కౌన్సిల్ తీర్మానాలు

పూర్తయిన పనులకు టెండరా.! ఎలా వేస్తారంటూ విమర్శలు

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో గోల్ మాల్

బడంగ్‌పేట, సెప్టెంబర్ 3: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారులు, పాలకవర్గ సభ్యులు నిబంధనలకు తిలోదకాలిస్తున్నారు. టెండర్ వేయకుండా పనులు చేయకూడదనే నిబంధనలను పట్టించుకోవడంలేదు. టెండర్లు మూడు రకాలుగా వేసేందుకు అవకాశం ఉంది. కానీ, టెండర్ వేయకుండానే పనులు చేయడానికి వీలు లేదని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. డివిజన్ల వారీగా చేయాల్సిన అభివృద్ధి పనుల జాబితాను పొందుపర్చిన తర్వాతే.. అధికారులు ఎజెండాను రూపొందిస్తారు. ఆ ఎజెండాలో ఉన్న అంశాలను కౌన్సిల్‌లో సభ్యులు చర్చించిన తర్వాతే.. మెజార్టీ సభ్యులు ఆమోదం తెలిపిన తర్వాత తీర్మానం చేయాలన్న నిబంధనలు ఉన్నాయి. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో మాత్రం అందుకు విరుద్ధంగా నడుస్తోంది. టెండర్ వేయకుండానే కోట్ల రూపాయల పనులు చేయిస్తున్నారన్న విమర్శలున్నాయి.

ఇంజినీరింగ్ అధికారుల మాయాజాలం..

బడంగ్‌పేటలో ఇంజినీరింగ్ విభాగం అధికారుల మాయాజాలం నడుస్తోంది. డీఈలు, ఏఈల మాటే వేదంగా మారింది. ఇక్కడ పనుల విషయంలో ఎజెండా తయారు చేయనవసరం లేదు. కౌన్సిల్‌లో తీర్మానాన్ని ఆమోదించకపోయినా పర్వాలేదు.. టెండర్ వేయకపోయినా సరే.. కోట్ల రూపాయల పనులు ముందస్తుగానే చేయించడంలో ఇక్కడి అధికారులు ముందుంటారు. పాలకవర్గంలో కొంత మంది నేతలు చెప్పిందే తడువు ఇంజినీరింగ్ అధికారులు అన్ని చక్కబెడుతున్నారు. నిబంధనలు తుంగలో తొక్కి.. కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు తీర్మానాలు, కౌన్సిల్ ఆమోదం, టెండర్ ప్రక్రియ లేకుండానే చక చక చేసేస్తున్నారు. పనులు చేసిన తర్వాత ఎజెండాలో చేర్చడం.. కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ఆమోదం తెలపడంతో తీర్మానం అయినట్లు రాసుకుంటున్నారు. ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న డీఈలు, ఏఈల చలవతో ఈ వ్యవహారం నడుస్తోందన్న విమర్శలున్నాయి.

పూర్తయిన పనులకు టెండరా..?

ఇప్పటికే పూర్తయిన పనులకు టెండర్ ఎలా వేస్తారన్న అభ్యంతరాలు వస్తున్నాయి. ఈ నెల 16న బడంగ్‌పేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. డివిజన్ 17లో పనులకు రూ.15 లక్షలు కేటాయిస్తున్నట్లు ఎజెండాలోని అంశం నంబర్ 1, క్రమసంఖ్య 197లో పొందుపర్చారు. శివాజీ చౌక్ నుంచి గణేశ్ చౌక్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నారు. ఎలాంటి టెండర్ లేకుండానే పనులు చేపట్టారు. ఐదో డివిజన్ నుంచి విజ్ఞాన్‌పురి వరకు డ్రైనేజీ పనులు పూర్తి చేసిన తర్వాత ఈ నెల 16న జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని చేర్చి తీర్మానం చేశారు. అసలు విజ్ఞాన్‌పురి కాలనీ బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లేదు. అయినా కూడా పూర్తయిన పనులకు టెండర్ ఎలా వేస్తారని కొంత మంది కార్పొరేటర్లు సైతం పెదవి విరుస్తున్నారు. డీఈ జ్యోతి మాత్రం.. లక్ష లోపు ఉన్న పనులను మాత్రం ముందస్తు చేయిస్తాం.. రూ. లక్ష దాటితే టెండర్ వేయకుండా పనులు చేయించమని చెబుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో ఒకే ఒక వ్యక్తి చెప్పిందే వేదంగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారులైనా, ప్రజాప్రతినిధులైనా ఆయన మాట వినాల్సిందే.

ప్రజాధనం దుర్వినియోగం..

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజాధనం దుర్వినియోగమవుతోందని కౌన్సిల్ సమావేశంలో ఓ కార్పొరేటర్ తీవ్ర అభ్యంతరాలు తెలిపినట్లు సమాచారం. సంబంధంలేని అంశాలను ఎజెండాలో చేర్చడంపై సభలో గందరగోళం జరిగినా.. తీర్మానాలు చేసి ఆమోదం తెలిపారు. పెట్టిన బిల్లులు రీపిట్ కావడంపై కొంతమంది సభ్యులు అభ్యంతరాలు చెబుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని కొంత మంది కార్పొరేటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడ్డగోలుగా బిల్లులు పెడుతున్నారన్న ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఈ వ్యవహారమంతా పై అధికారులకు తెలియకుండా కిందస్థాయి అధికారులు జాగ్రత్త పడుతున్నట్లు తెలిసింది.

లక్ష దాటితే టెండర్ వేయాల్సిందే: డీఈ జ్యోతి రెడ్డి

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ. లక్ష దాటితే తప్పని సరిగా టెండర్ వేయాలి. టెండర్ వేయకుండా పనులు చేయడానికి లేదు. అలాంటివేమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలి. పరిశీలిస్తాం. లక్షలోపు పనులు చేయిస్తాం. అంతా నిబంధనల ప్రకారమే జరుగుతాయి. తప్పు ఎక్కడా జరగదు.

ఆనవాయితీగా వస్తున్నది: కమిషనర్ రఘు కుమార్

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ముందుస్తుగా పనులు చేయడం ఆనవాయితీగా వస్తున్నది. ఎలా చేయిస్తున్నారో.. అంతా ఇంజినీరింగ్ అధికారులు చూసుకోవాలి. టెండర్ లేకుండా రూపాయి పని కూడా చేయడానికి వీలు లేదు. టెండర్ మూడు రకాలుగా వేయవచ్చు. ముందస్తుగా పనులు ఎక్కడ చేశారో తెలుసుకుంటాను. ఇప్పటి వరకు తన దృష్టికి రాలేదు.

టెమ్రీస్ సెక్రటరీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ అధికారి తఫ్సీర్ ఎగ్బాల్‌ను కలిసి వినతి పత్రం సమర్పించిన పీఆర్‌జీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమిరెడ్డి దిలీప్‌కుమార్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ విద్యాసాగర్, పానుగంటి విజయ్‌కుమార్

టెమ్రీస్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

సెక్రటరీకి వినతిపత్రం ఇచ్చిన యూనియన్ ప్రతినిధులు

అబిడ్స్, సెప్టెంబర్ 3: టెమ్రీస్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టెమ్రీస్ నూతన సెక్రటరీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ అధికారి తఫ్సీర్ ఎగ్బాల్‌ను పీఆర్‌జీటీఏ, పీఆర్‌టీయూ టీఎస్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు పీఆర్‌జీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమిరెడ్డి దిలీప్‌కుమార్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ విద్యాసాగర్, పానుగంటి విజయ్‌కుమార్ నాంపల్లిలోని కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దిలీప్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జీఓ 317 ప్రకారం టెమ్రీస్‌లో పనిచేస్తున్న క్యాడర్ ఉద్యోగులందరినీ కేటాయించే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. టీజీటీ గణితం, టీజీటీ తెలుగు ఉపాధ్యాయులపై దృష్టి సారించి, నిరంతర రోస్టర్ విధానాన్ని అనుసరించడం ద్వారా అన్ని సబ్జెక్టులలో ఉత్పన్నమయ్యే ఖాళీలను వీలైనంత త్వరగా భర్తీ చేయాలని కోరారు. ఇతర సొసైటీలతో సమానంగా సీనియర్ జేఎల్‌లు, 2019 డైరెక్ట్ రిక్రూటీ గ్రేడ్-1 ప్రిన్సిపాల్స్‌గా ప్రమోట్ చేయాలని, బీఓజీలో తీర్మానం చేసి టెమ్రిస్ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ కళాశాలలను స్థాపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నూతన సెక్రటరీగా నియమితులు కావడంతో ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు పాటు పడాలని కోరారు.

నవ రాత్రులపై పోలీస్ ఫోకస్

ట్రై పోలీసు కమిషనరేట్లలో విస్తృతంగా సమావేశాలు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ): గణేశ్ నవ రాత్రి ఉత్సవాలకు నగరం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ట్రై పోలీస్ కమిషనరేట్ పోలీసులు గణేశ్ మండపాల నిర్వాహకులు, పీస్ కమిటీ, మైత్రి కమిటీ, స్థానిక కమ్యూనిటీ సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. కమిషనరేట్ స్థాయిలో సీపీలు, జోన్ స్థాయిలో డీసీపీలు, డివిజన్ స్థాయిలో ఏసీపీలు, ఠాణా స్థాయిలో ఇన్‌స్పెక్టర్లు సమావేశాలను ఏర్పాటు చేసి పలు సూచనలు చేస్తున్నారు. గణేశ్ మండపాలను ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల ఇంటిమేషన్ ఫారాలు అందజేయాలని సూచిస్తున్నారు. దీంతో నగరంలో ఎన్ని విగ్రహాలు ఏర్పాటు చేశారు.. ఏయే విగ్రహం ఎక్కడ నిమజ్జనం చేస్తారు అన్న వివరాలు తెలుస్తాయని పోలీసు అధికారులు తెలిపారు. మండపాల నిర్వాహకులు ఇచ్చే సమాచారంతో బందోబస్తు ఏర్పాటు సులభమవుతుందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085
NT-331742

TRAINING

★Boost your Career with Certified IT Trainers! We provide Software Training with Placement Assistance at ISAPI LEARN, Boduppal. Contact: 9059888044.
NT-332526

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-332636

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-332623

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618.
NT-333108

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899.
NT-333101

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083.
NT-331743

PLOT FOR SALE

★కలీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142.
NT-326216

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027.
NT-331722

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299.
NT-339550

PLOT FOR SALE

★Plot for Sale at Shadnagar, Mahabubnagar, Bhuthpur, Bhongir, HMDA, MUDA, DTCP and Farm Site's for Reasonable Price, EMI also available. Ph: 9392333567.
NT-336704

★ఫ్యూచర్ సిటీ: కేవలం 8 లక్షలకే DTCP వెంచర్‌లో సామాన్యుడికి అందుబాటు ధరలో ప్లాట్ రేరా గేటెడ్. సంప్రదించండి: 9640878566.
NT-336711

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785.
NT-331727

HMDA PLOTS

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322.
NT-336701

FARM HOUSE FOR SALE

★DTCP RERA Approved Layoutలో కస్టమర్ ఇండివిడ్యుయల్ ఫామ్‌హౌస్ 65 లాక్స్ మాత్రమే. Tinny హౌస్, స్విమ్మింగ్‌పూల్, మంత్లీ రెంటల్: 25,000rs. 6304274859.
NT-339543

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్+ అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9908305232.
NT-333110

★అర్జెంటుగా హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు కార్ డ్రైవర్స్ కావలెను. సంప్ర: 9392663777, 9246663777.
NT-336703

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709.
NT-336708

CHANGE OF NAME

★I Puneet Sharma (Old Name) S/o. Shyam Sunder Sharma R/o. H.No. 21-7-789, Ghansi Bazar, Hyderabad - 500002 hereinafter changed my name as Punit Sharma (New Name) for all purposes.
NT-04131

★I, M.V.Tejashwini W/o. M.R. Vijaya Simha R/o. H.no.S-2, C-300, First Floor, Sachivalaya Nagar, NGO's Colony, Vanasthalipuram, Ranga Reddy Dist-70, Telangana. Has changed my name as Patwari Laxmi Bai D/o. Janardhan Rao Patwari for all records Purpose.
NT-98365

LOST

★I, LASHKAR SRINIDHI SANTHOSHINI D/o. LASHKAR RAJESH R/o. H.No:- 5-6-523, MOHAN REDDY COMPOUND, PRAGATHI NAGAR, NIZAMABAD, T.S - 503001. I HAVE LOST MY ORIGINAL SALE DEED DOCUMENT BEARING No:- 3244/2009 SRO IBRAHIMPATNAM, OF OPEN LAND PLOT No- 1069 (Narthem Part), admeasuring 200 sq.Yards or 167.22 sq.mtrs, in Survey No's 41/50/E, 53/AA, 41/51/E, 41/50/A, 41/51/AA, 50/UU, 41/51/A, 41/51/AA, 41/57/A, 50/U, 41/51/A. SITUATED AT SRI MITRA VENTURE, RAMDASPALLY (V) IBRAHIMPATNAM (M) LOST WHILE ROOM SHIFTING FROM MANGALPAPPY TO BRAHMANAPALLY IF ANYBODY FOUND CALL:- 9966356166
NT-333112

★I, MD AKHEEL AHMED S/o. MD IQBAL AHMED, R/o. 2-3-767, Shanti Nagar, Golnaka, Amberpet, Hyd, TS-500013, my Original Passport No. E6410857, Issued on 10/09/2003, expired 09/09/2013, issued at Hyd, TS was misplaced by me at Cooler shop Near Aqual Hotel Kachiguda, Hyd, on 26-08-2024. It was not traced out in spite of my best efforts put in. Finder may Ph: 9177595775.
NT-333113

★I, V S N Prabhavathi W/o Late V S Bharath Raja R/o.H.No.1-12-159/A, Sanjeevaiah Colony, Chinna Thokata, Bowenpally, Secunderabad -500011, Telangana State have lost my original Sale Deed document vide Registration No.751/1971, Registered at SRO Marredpally, while traveling in Bowenpally area. If anybody found please call 7013083783
NT-98368

★I, Vedangi Bapuji S/o. Late V Kumara Swamy R/o. 12-1-1325/14/B, Laxmi Nagar, North Lalaguda, Secunderabad, Hyderabad-17,Telangana. Have lost my Original Sale Deed doc.no 5684/2011, SRO Anakapally, Visakhapatnam Dist. A.P, While Cleaning and Painting my house in hyderabad. If found. Ph. 9000393914
NT-98370

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మీ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

మత్స్యకారుల సహాయానికి హెల్ప్‌లైన్

24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు

మత్స్యకారుల సహాయం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మత్స్య శాఖ కమిషనర్ డాక్టర్ ప్రియాంక ఆల, ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

అబిడ్స్, సెప్టెంబర్ 3: ఎడతెరిపి లేకుండా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోని ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నిండి పోయాయి. దీంతో చేపల వేటకు వెళ్లే మత్స్యకారుల సహాయం కోసం హెల్ప్‌లైన్ నంబర్ 8090199299ను ఏర్పాటు చేశారు. శాంతినగర్‌లోని మత్స్య భవన్‌లో మత్స్య శాఖ కమిషనర్ ప్రియాంక ఆల, ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేపల వేటకు వెళ్లే మత్స్యకారుల సహాయం కోసం ఈ హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేశామన్నారు. మత్స్యకారులకు 24 గంటల పాటు ఫోన్ ద్వారా సేవలందించేందుకు హెల్ప్ లైన్ నంబర్ 8090199299 అందుబాటులో ఉంటుందని తెలిపారు. వరుసగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.

విషయ పరిశీలన, నిరంతరం అధ్యయనంతోనే విజయం

ప్రొఫెసర్ గంటా చక్రపాణికి జ్ఞాపికను అందజేస్తున్న అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రదీప్

చిక్కడపల్లి, సెప్టెంబర్ 3: గ్రూప్ 1, 2 పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు తెలంగాణ ఉద్యమం, రాష్ట్రం ఏర్పాటు, తెలంగాణలో అమలవుతున్న పథకాల పట్ల సమగ్ర అవగాహన పెంచుకోవాలని పలువురు వక్తలు సూచించారు. అశోక్‌నగర్‌లోని 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రదీప్ ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో ఉచిత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు టీపీఎస్‌సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి, టీఎస్‌పీఎస్‌సీ సిలబస్ కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ ఆడపా సత్యనారాయణ, ప్రొఫెసర్ చింత గణేశ్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ, ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్, గ్రూప్-1 అధికారి డి.సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. ప్రొఫెసర్ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. అభ్యర్థులు ఏ విధంగా పరీక్షలకు సిద్ధం కావాలో వివరించారు. విషయ పరిశీలన, నిరంతరం అధ్యయనంతోనే విజయం సాధిస్తారని సూచించారు.

జూపాక సుభద్రకు కళానికేతన్ పురస్కారం

జూపాక సుభద్రకు కళానికేతన్ సాహితీ పురస్కారాన్ని బహూకరిస్తున్న డా.కె.వి. రమణాచారి

రవీంద్రభారతి, సెప్టెంబర్ 3: తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, శ్రీ కళానికేతన్ హైదరాబాద్, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో 60 వసంతాల వజ్రోత్సవం సందర్భంగా ప్రముఖ కవయిత్రి, పరిశోధకురాలు, సంఘసేవకురాలు జూపాక సుభద్రకు కళానికేతన్ సాహిత్య పురస్కారం- 2024 బహూకరణ కార్యక్రమాన్ని మంగళవారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు (మాజీ ఐఏఎస్) డాక్టర్ కె.వి. రమణాచారి హాజరై, 60 వసంతాల వజ్రోత్సవ వేడుకలు, జూపాక సుభద్రకు పురస్కారాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా పలువురి సాహితీవేత్తలకు కళానికేతన్ సాహితీ పురస్కారాలు అందజేయడం అభినందనీయమన్నారు. కవయిత్రి, సంఘ సేవకురాలు జూపాక సుభద్రకు పురస్కారం బహూకరించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కళానికేతన్ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావును అభినందించారు. కార్యక్రమంలో సాధు శ్యాంప్రసాద్, పీవీఆర్‌కే ప్రసాద్, ఎం,లక్ష్మారెడ్డి, బి.స్వరాజ్‌కుమార్, ఏవీఎస్ ప్రభాకర్, డాక్టర్ వెంకట్ గోవాడ, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో ఓపెన్ డే కార్యక్రమం

సుల్తాన్‌బజార్, సెప్టెంబర్ 3: కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం హైస్కూల్, అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ విద్యార్థులకు బుధవారం (నేడు) నిర్వహించే ఓపెన్ డేకు ఆహ్వానిస్తున్నదని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎం.విజ్జులత మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 1924 నిజాం కాలంలో స్థాపించిన ఈ కళాశాల కోఠి మహిళా కళాశాలగా గుర్తింపు పొందిందని అన్నారు. మహిళల విద్య, సాధికారతయే మూలస్తంభంగా ఉన్న తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో శక్తి వంతమైన క్యాంపస్, అకాడమిక్ ఎక్స్‌లెన్స్, దర్బార్ హాల్ వంటి చారిత్రాత్మక కట్టడాలను పర్యవేక్షించేందుకు ఆహ్వానిస్తున్నట్లు ఆమె వివరించారు. మరింత సమాచారం కోసం విద్యార్థి వాలంటీర్లు 8125359271/6281806659 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ భూమిని ప్రైవేట్‌గా మార్చి..

రిజిస్ట్రేషన్ చేసిన ఉద్యోగులపై కేసు

చర్లపల్లి, సెప్టెంబర్ 3 : ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమిగా మార్చి రిజిస్ట్రేషన్ చేసిన ప్రభుత్వ ఉద్యోగులపై కేసు నమోదైంది. కుషాయిగూడ పోలీసుల కథనం ప్రకారం.. కుషాయిగూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 199లో ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే నంబర్ 177 ప్రైవేట్ భూమిగా పే